నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
1

## ఉర్సు ఉత్సవాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్



**చెన్నూరు జనవరి 6 (నినాదం):** చెన్నూరు పట్టణంలోని హజరత్ సయ్యద్ ష బాబా రహమతుల్లా అలై జరగనున్న 14 &15 ఉర్సు ఉత్సవాల్లో భాగంగా జరుగుతున్న పనులను స్వయంగా వచ్చి పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్ అనంతరం ఉర్సు కమిటీ సభ్యులతో జరుగుతున్న పనుల గురించి తెలుసుకున్నారు...
విద్యా ప్రమాణాలు వసతులపై అధికారుల ఆకస్మిక తనిఖీ

## పాఠశాలల్లో విద్యా బోధనను పరిశీలించిన ప్యానల్ బృందం



**కాగజ్ నగర్, జనవరి 6(నినాదం)**
విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారం కాగజ్ నగర్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బలగాల, కోయవాగు ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలల్లో ప్యానల్ తనిఖీ బృంద సభ్యులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ బృంద సభ్యులు కె. వై. ఎల్. నారాయణ, సయ్యద్ ఫజిల్ అహ్మద్ డి. ప్రశాంత్ కుమార్ పాఠశాలలను సందర్శించి, ఉపాధ్యాయుల విద్యా బోధన పద్ధతులను విద్యార్థుల అభ్యసన ప్రగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో నేరుగా మాట్లాడి పాఠశాలలో ఉన్న భౌతిక వసతులు, త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం, తరగతి గదుల పరిస్థితి, ప్రహరీ గోడ మరియు మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని అన్ని అంశాలపై సమగ్ర నివేదికను రూపొందించి జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేస్తామని ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు.

## విద్యుత్ సమస్యలు పరిష్క రించేందుకే ప్రజా బాట

### ఏ ఈ కామని కిషోర్- పూసలలో విద్యుత్ శాఖ ప్రజా బాట కార్యక్రమం



**సుల్తానాబాద్, జనవరి 06(నినాదం):** విద్యుత్ సమస్యలను క్షేత్ర స్థాయి పరిష్కరించేందుకే ప్రజా బాట కార్యక్రమంనునిర్వహిస్తున్నామ ని ఏఈ కామని కిషోర్ స్పష్టం చేశారు.మంగళవా రం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని పూసాల లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ సమస్యల పరిష్కరించేం దుకు విద్యుత్ శాఖ ప్రజా బాట కార్య క్రమాన్ని చే పట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి 12 లక్షల వ్య యంతో నాలుగు సింగిల్ ఫేస్ 25 కే.వి ట్రాన్స్ఫా ర్మర్ క్షేత్ర స్థాయిలో పెట్టడం జరిగిందని అన్నారు. దీంతో వేసవికాలంలో లోవోల్టేజ్ సమస్య తీరింద ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, ఫోర్ మెన్ సుధాకర్, లైన్ ఇన్స్పెక్టర్ దయ, అసిస్టెంట్ లైన్మెన్, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి

### కేంద్ర కోఆర్డినేటర్ దయ అరుణ, జె.సుచరిత




**సుల్తానాబాద్, జనవరి 06(నినాదం):**
బాల్యవివాహాలు అరికట్టాలని జిల్లా మహిళా సా ధికతర కో ఆర్డినేటర్ దయ అరుణ,జెండర్ స్పెష లిస్ట్ జె సుచరత స్పష్టంచేశారు.మంగళవారం సు ల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో జిల్లా మ హిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆ సుపత్రి నందు ఆశాడేలో భాగంగా అవగాహన కా ర్యక్రమం నిర్వహించారు.నర్సింగ్ కాలేజీలో, అంగ న్వాడీ కేంద్రంలో భూపతిపూర్లోని కస్తూర్బా పాఠ శాల నందు బాల్య వివాహ నిషేధం చట్టం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్నిఉద్దేశించి వారుమాట్లాడుతూ,మహి ళా శిశు సంక్షేమ శాఖ యొక్క సేవలు, విద్య యొ క్క ప్రాముఖ్యత, టోల్ ఫ్రీ నెంబర్లు,బాలల,మహి ళాల హక్కులు,ప్రభుత్వ పథకాలువాటి వినియో గం, మాదక ద్రవ్యాల వల్ల జరుగుతున్న నష్టాలను తెలియజేశారు. అలాగే పని ప్రదేశాల్లో లైంగిక వే ధింపులు,బాల్య వివాహనిషేధ చట్టం 2006 గురిం చి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు18 సంవత్సరాలు నిండక ముందే పెళ్ళి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసికశారీరక ఆర్థికఅనర్థాలు వివరించా రు. ఈ కార్య క్రమంలో మెడికల్ ఆఫీసర్ ఉదయ్ కుమార్ డి. సౌందర్య, కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయి నిలు, అంగన్వాడీ టీచర్ శ్రీమతి మా ధవి, డీఅడిక్షన్ సెంటర్ కోఆర్డినేటర్ శ్యామల సిబ్బంది,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, గ్రామ ప్రజలు వి ద్యార్థినిలు పాల్గొన్నారు.



## భోజన శాల నిర్మాణానికి భూమి పూజ

**ధర్మారం జనవరి 6 (నినాదం)**
మండలంలోని కిలవనపర్తి గ్రామ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద ఈరోజు భోజనశాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కోస్న కాంతారావు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కొత్త నరసింహులు మాజీ ఎంపీపీ కొడారి హనుమయ్య నరసింహుల పల్లె సర్పంచ్ ఆవుల మల్లయ్య కిలవనపర్తి సర్పంచ్ మోత కనకయ్య మరియు ఉప సర్పంచ్ మోతే కావ్య వెంకటేష్ మరియు వార్డు సభ్యులు ఆలయ చైర్మన్ పూలు దాసరి సంతోష్ ధర్మాకర్తలు అర్చకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం మండల నాయకులకు మరియు నూతన పాలక వర్గానికి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆలయ కమిటీ ఘనంగా సన్మానించారు.

# జీతాలిస్తేనే విధుల్లోకి

### కలెక్టర్‌తో మున్సిపల్ కార్మికుల చర్చలు విఫలం 16వ రోజూ కొనసాగిన సమ్మె

- అధికారుల ప్రతిపాదనను తిరస్కరించిన కార్మిక సంఘాలు - మున్సిపల్ కార్మికుల పోరాటానికి ఆశా వర్కర్ల బాసట
- కాగజ్‌నగర్‌లో ఉధృతమౌతున్న ముట్టడి - 5 నెలల బకాయిలు 2 కోట్ల పి.ఎఫ్ చెల్లించాల్సిందే సిఐటియు డిమాండ్

**కాగజ్‌నగర్ జనవరి 6 (నినాదం)**
కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మె మంగళవారంతో 16వ రోజుకు చేరుకుంది ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో కార్మిక సంఘం నాయకులతో జరిగిన చర్చలు ఎటువంటి ఫలితాన్ని ఇవ్వకుండానే ముగిశాయి. బకాయిలు చెల్లించే వరకు సమ్మె విరమించేది లేదని కార్మికులు తెగేసి చెప్పారు. చర్చల్లో భాగంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు అందక ఆర్థికంగా చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అనేకసార్లు విన్నవించినా అధికారులు పట్టించుకోలేదని అందుకే జనవరి 3 నుండి మున్సిపల్ కార్యాలయ ముట్టడి ప్రారంభించామని తెలిపారు గత 5 నెలల పెండింగ్ వేతనాలతో పాటు, సుమారు 2 కోట్ల రూపాయల పీఎఫ్ ఈఎస్ఐ బకాయిలను వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. పట్టణంలో నీటి సరఫరా నిలిచిపోవడం చెత్త పేరుకుపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే సమ్మె విరమించి విధుల్లో చేరాలని జిల్లా అధికారులు కోరారు మూడు రోజుల తర్వాత ఒక నెల వేతనం ఇస్తామని, మిగిలిన బకాయిలను మార్చిలో చెల్లిస్తామని అధికారులు హామీ ఇచ్చారు అయితే ఈ ప్రతిపాదనను కార్మిక నాయకులు పూర్తిగా తిరస్కరించారు బకాయిలన్నీ చెల్లించే వరకు కార్యాలయ ముట్టడిని మరింత



తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. ఆశా వర్కర్ల సంఘీభావం మున్సిపల్ కార్మికుల పోరాటానికి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ పూర్తి మద్దతు ప్రకటించింది ఆశా వర్కర్ల జిల్లా కార్యదర్శి నగరం పద్మ జిల్లా నాయకులు దుర్గం అనిత ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల పోరాటంలో తాము భాగస్వాములం అవుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వెలిశాల కృష్ణమాచారి, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవ్, మరియు నాయకులు రఫిక్, ఈశ్వరమ్మ, ముంజం శ్రీనివాస్, లింగమూర్తి, తార ప్రియదర్శిని, శ్యామల, నాసిర్, ప్రవీణ్ తదితర కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రజల విశ్వాసం పొందితేనే విజయం సాధిస్తాం

### పైసల ప్రలోభాలు మొదలు పెట్టిందే దుద్దిళ్ల శ్రీధర్ - ముత్తారం మండలంలో మంచి చైతన్యం ఉంది
### - బీఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకే ప్రాముఖ్యత - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని జనవరి 6( నినాదం)**
ప్రజల విశ్వాసం పొందితేనే విజయం సాధిస్తామని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం ముత్తారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో మనం పని చేయకనో సేవ చేయకనో ఓడిపోలేదని, బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయిందా అని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఆలోచనకు వచ్చారని అన్నారు. కేవలం మాయమాటలు, అబద్దాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందనే విషయాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఏ గ్రామంలోనైనా నయా పైసా పని చేసిండ్లా అని ఆయన ప్రశ్నించారు.పైసలు ఉంటేనే గెలుస్తామని అనుకోవద్దని, ఎప్పుడు పైసలు గెలువవన్నారు. డబ్బులు గెలిస్తే మనం గెలువలేమనే విషయాన్ని గమనించాలని, డబ్బు ప్రభావాన్ని తట్టుకుని ప్రజల విశ్వాసాన్నిపొందితే విజయం సాధించగలమని ఆయన అన్నారు. ముత్తారం మండలంలో మంచి చైతన్యం ఉందని, నాలుగు గ్రామాల్లో సర్పంచ్‌లను గెలిపించుకున్నారని, మరికొన్నిచోట్ల ఒకటి రెండు ఓట్ల తేడాతో ఓడిపోయారని ఆయన అన్నారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఆలోచన విధానాన్ని అర్థం చేసుకోవాలని ఇన్నేండ్లు ఈ సమాజం ఓట్లు వేస్తే కనీసం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికి అనేకగ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీకి చెందిన వాళ్లే పూరిగుడిసెల్లో ఉంటున్నారంటే దుదిళ్ల శ్రీధర్ ముందుచూపులేమి నిదర్శనంగా చెప్పవచ్చని ఆయన అన్నారు.ఎప్పటికైనా కార్యకర్తనే పార్టీకి సుప్రీం అని, ఈ క్రమంలో



బీఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకే అత్యంత ప్రాముఖ్యత ఉంటున్నారు. ఒకప్పుడు కార్యకర్తలంటే నాయకులు భయపడేవారని, కానీ ఈనాడు కార్యకర్తలే భయపడే స్థాయికి వచ్చిందని, గెలిచే వరకు మాత్రమే ఆదరించి ఆ తర్వాత మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. వంద మందిలో పదిమంది తప్పు చేసే వారు ఉంటారని, అలాంటి వారిని మిగిలిన తొంబై మంది కంట్రోల్ చేయాలే కానీ అలా జరుగడం లేదన్నారు. కానీ నిక్కాస్సైన కార్యకర్త మాత్రం మా నాయకుడు నిలబడాలే మా పార్టీ నిలబడాలని ప్రశ్నిస్తాడని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య,మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్ సుధాటి రవీందర్రావు, అత్తే చంద్రమౌళి , కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి

### - 2 నెలలలోగా కమాన్ పూర్ తహసిల్దార్ కార్యాలయం పూర్తి
### - రామగిరి కమాన్ పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష


**మంథని జనవరి 6 (నినాదం):**
ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం ఆయన రామగిరి కమాన్పూర్ మండలం లో విస్తృతంగా పర్యటించారు. చందన పూర్ గ్రామంలో జడ్పిహెచ్ఎస్, ఎంపిపిఎస్ పాఠశాలలను, రత్నాపూర్ గ్రామంలోని రాంనగర్, లక్ష్మి నగర్ ఆర్ & ఆర్ కాలనీ, ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పిల్లలకు అందుతున్న విద్యా ప్రమాణాలను ఆయన పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులపై అధిక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు, విద్యార్థుల వివరాలను ఎప్పటికప్పుడు యూ.ఐ.డి.సి లో అప్‌డేట్ చేయాలని అన్నారు. పాఠశాలలో ఏదైనా అవసరాలు ఉంటే ప్రతిపాదన సిద్ధం చేసి పంపాలని చెప్పారు.అనంతరం రత్నాపూర్ ఆర్ &



ఆర్ కాలనీని పరిశీలించి పలు సూచనలు చేశారు. అంతకుముందు కమాన్ పూర్ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న తహసిల్దార్ కార్యాలయం పనులను పరిశీలించి రెండు నెలల లోగా భవన నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు నూతన తహసిల్దార్ కార్యాలయం అందుబాటులోకి తీసుకొని రావాలని ఆదేశించారు. ఆయన వెంట తహసిల్దార్ సుమన్, ఎంపీడీవో శైలజ రాణి, మంథని డీ.ఈ పి.ఆర్ అప్పల నాయుడు, ఏఈ లు వరలక్ష్మి , జగదీష్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ సమావేశంలో డి.పి.ఆర్.ఓ

### ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ పై కార్యదర్శులకు సూచన - పన్నుల వసూళ్లలో జిల్లాలో రెండవ స్థానం
### - కార్యదర్శులను అభినందించిన డిపిఆర్ఓ వీర బుచ్చయ్య



**ధర్మారం జనవరి 6 (నినాదం):**
ఈ రోజు ధర్మారం మండలం లోని కొత్తూరు గ్రామ పంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య సందర్శించి పారిశుద్ధ్య నిర్వహణ, కంపోస్ట్ షెడ్ నిర్వహణ మరియు ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ పై పంచాయతీ కార్యదర్శి గుమ్ముల మల్లేశం ను అడిగి సరిగా నిర్వహించుటకు తగు చర్యలు గైకోనగలరని సూచనలు జారీ చేసారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయములో మండల సమస్త పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లో ఇప్పటి వరకు 72 శాతం ఇంటి పన్నులు వసూలు చేసి జిల్లాలో రెండవ స్థానములో ఉన్నందున అందరికీ అభినందనలు తెలిపారు. మరియు ఈ నెల 20 తేదీ లోగా 100 శాతం ఇంటి పన్నులు, నల్లా పన్నులు వసూలు చేయుటకు ఆదేశాలు జారీ చేసారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ పెండింగ్ ఉన్న షాపు యజమానులకు నోటీసులు జారీ చేసి వెంటనే రెన్యువల్ చేసుకొనేలా చర్యలు తీసుకొ వాల ని తెలిపినారు. మరియు గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఏ స్థాయిలో ఉన్నాయో కార్యదర్శులను అడుగుతూ త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. ఇట్టి సమావేశములో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేముల సుమలత, పంచాయతీ కార్యదర్శులు మరియు ఈ పంచాయతీ ఆపరేటర్లు పాల్గొన్నారు.



## కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన

**గోదావరిఖని, జనవరి 6 (నినాదం):**
గోదావరిఖని మార్కండేయ కాలనీలోని కాకతీయ జూనియర్ కాలేజ్‌లో ట్రాఫిక్ సి.ఐ. బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సిఐ విద్యార్థుల తల్లిదండ్రులకు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని, వాహనానికి సంబంధించిన అన్ని సర్టిఫికెట్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అలాగే ఫోర్ వీలర్ వాహనాల్లో సీట్ బెల్ట్ తప్పనిసరి, ట్రాఫిక్ సిగ్నల్స్ గౌరవించాలి, మద్యం తీసుకున్న తర్వాత వాహనం నడపరాదు, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకూడదని తెలిపారు.విద్యార్థులు ఈ నియమాలను పాటిస్తూ, తాము నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలని సిఐ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఇ.ఉపేందర్, ఎస్సై జి.హరి శేఖర్, కళాశాల సిబ్బంది మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి సమస్యల పై రేపు కోర్ కమిటీ సమావేశం

**గోదావరిఖని, జనవరి 06, (నినాదం):**
తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికవర్గ సమస్యల పరిష్కారం, యూనియన్ బలోపేతం తదితర అంశాలపై గోదావరిఖని బి.గెస్ట్ హౌజ్ లో రేపు కేంద్ర కోర్ కమిటీ సమావేశం జరుగనున్నట్లు యూనియన్ అధికార ప్రతినిధి పర్లపెల్లి రవి తెలిపారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అధ్యక్షతన జరుగు సమావేశానికి ముఖ్య అతిధిగా యూనియన్ గౌరవ అధ్యక్షులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరుకానున్నట్లు ఒక్క ప్రకటన పేర్కొన్నారు.

## ఒరిస్సా వలస విద్యార్థులకు యూనిఫామ్ లు అందజేత



**ధర్మారం జనవరి 6 (నినాదం):**
మండలంలోని బొమ్మారెడ్డిపల్లి పరిసర ప్రాంతాల్లో గల ఇటుక బట్టీలలో ఒరిస్సా రాష్ట్రం నుండి వలస వచ్చిన కుటుంబాలకు చెందిన విద్యార్థులను మండల విద్యాధికారి ప్రభాకర్ ప్రత్యేక సర్వే ద్వారా గుర్తించిన పదిహేను మంది విద్యార్థులను ప్రాథమిక పాఠశాల ధర్మారంలో నమోదు చేయించి, ఆ విద్యార్థులకు మండల విద్యాశాఖ ద్వారా విద్యార్థులకు యూనిఫామ్ లను మండల విద్యాధికారి పోతు ప్రభాకర్అం దించారు. త్వరలోనే వారికి కావాల్సిన విద్యా సామాగ్రిని కూడా అందజేయనున్నట్లు ఈ సందర్భంగా ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు షిలా రెడ్డి,ధర్మారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోషం మల్లారెడ్డి, ఏ. జ్యోతి, జి. క్రిష్టాంజిలీనా, డి. శుభాషిణి పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ పోరాట సమితి ఉమ్మడి జిల్లా ఇన్చార్జిగా సంపత్

**మంథని, జనవరి 6 (నినాదం)**
ఎస్సీ రిజర్వేషన్ పోరాట సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జిగా అక్కపాక సంపత్ కుమార్ నియమించబడ్డారు. మంగళవారం హైదరాబాద్ మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, ఎస్సీ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్త రవి నివాసంలో నియామక పత్రాన్ని సంపత్ కుమార్ కు అందజేశారు.



సంపత్ మాట్లాడుతూ.... అవకాశం కల్పించిన పిడమర్తి రవికి కృతజ్ఞతలు, బాధ్యతలను సంపూర్ణంగా నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు. ఎస్సీలకు 20% రిజర్వేషన్ సాధనకై పూర్తి బాధ్యతతో పని చేస్తానని ఆయన అన్నారు.

## నిర్మల్ఉత్సవాల నిర్వహణకు
## తక్షణమే ఏర్పాట్లు ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి, జనవరి 06(నినాదం):**



మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో నిర్మల్ ఉత్సవాల నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 19 నుంచి 23 వరకు నిర్మల్ ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గత సంవత్సరం నిర్మల్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు పొందామని గుర్తు చేశారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ఉత్సవాల వేదిక ద్వారా ప్రజలకు పరిచయం చేయగలిగామని అన్నారు. ఈ సంవత్సరం మరింత ఉత్సాహంతో, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమాల నిర్వహణకు ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని సిద్ధం చేయాలని, సుందరీకరణ పనులు చేపట్టి మరుగుదొడ్లు, లైటింగ్ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అలాగే వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని తెలిపారు. జిల్లాలోని పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, నిర్మల్ ఉత్సవాల విజయవంతానికి విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఈఓ భోజన్న, డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఆర్అండ్‌బీ ఈఈ నర్సయ్య, డీపీఆర్వో విష్ణువర్ధన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఈడీఎం నదీమ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

బుధవారం
7 జనవరి 2026




## పట్టభద్రులు తపాలా జీవిత బీమాను సద్వినియోగం చేసుకోవాలి

**జమ్మికుంట పోస్ట్ మాస్టర్ ఊకంటి మహేందర్**

**జమ్మికుంట జనవరి 6 (నినాదం)**

పోస్టల్ డైరెక్టరేట్ ఆదేశాల మేరకు, పెద్దపల్లి డివిజన్ ఎస్పీ సూచనల మేరకు తపాలా జీవిత బీమా ప్రత్యేక పాలసీల సేకరణ కార్యక్రమాన్ని జమ్మికుంట తపాలా కార్యాలయంలో నేడు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి పోస్ట్ మాస్టర్ ఊకంటి మహేందర్ మంగళవారం తపాలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. జమ్మికుంట పట్టణ పరిసర గ్రామ పెద్దలకు ప్రజలకు తపాలా ఖాతాదారులకు నూతన సంవత్సర రాబోవు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ తపాలా జీవిత బీమాతో ఎన్నో లాభాలు ఉన్నాయని డిగ్రీ పట్టా కలిగిన యువతీ యువకులు ఖచ్చితంగా సద్వినియోగం చేసుకోవాలని ఈ తపాలా జీవిత బీమాలోని ముఖ్యమైన అంశాలను తెలిపారు. .

**డిగ్రీ పట్టా కలిగిన 19 నుండి 55 వయసు వారు అర్హులు**

కనీసం 100000/- పాలసీ నుండి గరిష్టంగా 50 లక్షల పాలసీ చేసుకొనే అవకాశం ఉందని తెలిపారు. తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్ వస్తుందని సెక్షన్ 80 c క్రింద ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుందని తెలిపారు. పాలసీలపై 3 సంవత్సరాల తరువాత రుణ సౌకర్యం అందిస్తుందని అన్నారు. పాలసీ ఆమోదం పొందిన తర్వాత 100% రిస్క్ కవరేజీ వస్తుందని పేర్కొన్నారు. సంవత్సర ప్రీమియం పైన 2% రి బేట్ నామినేషన్ ఎప్పుడైనా మార్పు చేసుకొనే అవకాశం ఆన్లైన్ చెల్లింపులు కు అవకాశం ఉందని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రంగ ప్రైవేట్ సంస్థలలో పనిచేయుచున్న డిగ్రీ పట్టా కలిగిన ఉద్యోగులు, స్థానిక సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, డిఫెన్స్ పారామిలిటరీ పోలీస్, ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్, డాక్టర్స్, ఇంజనీర్స్, చార్టెడ్ అకౌంటెంట్స్ ఇలా అర్హులైన వారు తప్పక వారి ఫోటో, ఆధార్, పాన్ కార్డ్ పదవతరగతి , డిగ్రీ మెమో కాపీలతో జమ్మికుంట తపాలా కార్యాలయానికి వచ్చి వారి వయసు ఆధారంగా నెలవారి చెల్లించే ప్రీమియం ను తీసుకొని తపాలా జీవిత బీమా పాలసీ ని తమ పేరిట అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉద్యోగులు రవి, యోగారాజు, వినయ్, భవాని, ద్రాక్ష, వేణు గోపాల స్వామి, అన్వర్ పాషా, సమీర్, హిమం ,నిహిత, శ్రవ్య, వైష్ణవి, ఖాజా, వేణు, ప్రభాకర్, పోస్టల్ ఏజెంట్లు రాజన్న, మనోహర్ తది తరులు పాల్గొన్నారు.



## పటేల్ క్రికెట్ లీగ్ పోస్టర్ ఆవిష్కరించిన కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్ జనవరి 6(నినాదం)**

తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం , యూత్ ఫోర్స్, పటేల్ యూత్ ఫోర్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న పటేల్ క్రికెట్ లీగ్ సీజన్ 3 పోస్టర్‌ను కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. మున్నూరు కాపు పటేల్ యువతను ఒక వేదికపైకి తీసుకువచ్చేలా పటేల్ క్రికెట్ లీగ్ వంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. క్రీడలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ యువత ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ జనవరి 9 నుంచి 11 వరకు వేములవాడలో నిర్వహించనున్నట్లు తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల శ్రీనివాస్ పటేల్, సూదుల వెంకటరమణ ఉపాధ్యక్షుడు బండి రఘు తెలిపారు. ఫైనల్ మ్యాచ్ జనవరి 11న జరగనుంది. పటేల్ క్రికెట్ లీగ్‌కు గత సీజన్లలో మంచి స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. సీజన్ 1 (2024)లో జగిత్యాల జట్టు విజేతగా నిలవగా, సీజన్ 2 (2025)లో కర్ణాటక రాయచూర్ జట్టు టైటిల్ సాధించిందని గుర్తు చేశారు. సీజన్ 3లో మరింత ఉత్సాహంగా, విస్తృత స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. టోర్నమెంట్‌కు సంబంధించిన పూర్తి వివరాల కోసం 6302970621, 94915 55446 నంబర్లను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం సహాయ కార్యదర్శులు రాచమల్ల సుగుణాకర్ పటేల్, గాండ్ల శేఖర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తును నిర్మించే
# మౌన కర్మాగారం సరస్వతి శిశు మందిర్

- నవ భారతాన్ని నిర్మించే శిల్పులు శిశుమందిర్ గురువులు
- ఇదే స్కూల్లో రేకుల షెడ్డు కింద చదువుకున్నా
- నా పార్లమెంట్ పరిధిలోని శిశు మందిర్ లకు పక్కా భవనాలు నిర్మిస్తా
- సరస్వతి శిశు మందిర్ లో క్రీడా జ్యోతిని వెలిగించి ఖేల్ ఖుద్ కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, జనవరి 6(నినాదం)**

దేశ భవిష్యత్తును నిర్మించే మౌన కర్మాగారం సరస్వతి శిశు మందిర్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. నవ భారతాన్ని నిర్మాణానికి క్రుషి చేసే శిల్పులు శిశుమందిర్ గురువులని కొనియాడారు. ఇంత గొప్ప స్కూల్ లో చదువుకోవడం గర్వంగా ఉందన్నారు. సంస్కారం, క్రమశిక్షణ, దేశభక్తి, ధర్మం వంటి అంశాలు శిశు మందిర్ లోనే నేర్చుకున్నానని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలన్నింటికీ పక్కా భవనాలు నిర్మించడంతోపాటు ల్యాప్ టాప్ సహా ఇతర సౌకర్యాలన్నీ కల్పించేందుకు క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. హౌజింగ్ బోర్డు కాలనీలోని సరస్వతి శిశు మందిర్ లో రెండు రోజుల పాటు నిర్వహించే ఆటల పోటీల (ఖేల్ ఖుద్) ప్రారంభ కార్యక్రమానికి బండి సంజయ్ విచ్చేశారు. అఖండ జ్యోతి వెలిగించి ఆటల పోటీలను ప్రారంభించారు. పిల్లలతో కలిసి వాలీబాల్ ఆడారు. టీచర్లతో కలిసి ఫోటోలు దిగారు. అంతకు ముందు పిల్లలను ఉద్దేశించి కేంద్ర మంత్రి మాట్లాడారు.సరస్వతి శిశు మందిర్ మీ స్కూలా నా స్కూలా... ఇది మన స్కూల్. ఈ శిశు మందిర్ లో చదువుతోపాటు సంస్కారం కూడా నేర్పుతారు. శిశు మందిర్ అంటే ఒక బిల్డింగ్ గురించి కాదు... హంగు అర్భాటం కాదు,దేశ భవిష్యత్తును మౌనంగా నిర్మిస్తున్న కర్మాగారం. మానవీయ విలువలను పెంపొదిస్తూ దేశ భవిష్యత్ కోసం నవ తరాన్ని తయారు చేయడంలో సరస్వతి శిశు మందిర్ విద్యాలయాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇందులో చదువుకోవడం మన అద్రుష్టం. శిశుమందిర్ లో చదువుకున్న ఎంతో మంది అధికారులు అయ్యారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగులు అయ్యారు. రాజకీయ నేతలయ్యారు. శిశు మందిర్ లో చదువుకోవడంవల్లే నేను ఈ స్థాయికి చేరుకుని ప్రజలకు సేవ చేయగలుగుతున్నా. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఆర్మీలో చేరి దేశానికి సేవ చేసేలా క్రుషి చేయాలని కోరుతున్నా. కార్పొరేట్ విద్యా సంస్థలు వచ్చాక డబ్బు సంపాదనలో పడి విద్య అనే పదాన్ని పూర్తిగా మార్చేశాయి. చదువు అంటే ర్యాంకులు, మార్కులు, ప్యాకేజీలు, ఫారిన్ కోసమే అన్నట్లుగా తయారైంది. శిశు మందిర్ వ్యాపారం చేయదు. సరస్వతి శిశుమందిర్ అంటే ప్రభుత్వ పాఠశాల కాదు. ప్రైవేట్ పాఠశాల అసలే కాదు. ప్రజల మనసుల్లో నడిచే విద్యా ఉద్యమం.అన్నారు.మార్కులు మనిషిని తయారు చేస్తాయా? ర్యాంకులు విలువలను నేర్పుతాయా? ప్యాకేజీలు దేశభక్తిని పెంచుతాయా? అసలు మన భారతదేశానికి ఎట్లాంటి విద్య కావాలి? మార్కులు, ర్యాంకులే కాదు దేశభక్తిని, సంపూర్ణ మనిషిని నిర్మించే విద్య కావాలి. అది సరస్వతి శిశుమందిర్ లోనే దొరుకుతుంది అన్నారు.ప్రభుత్వం మీద ఆధారపడకుండా విద్యను బోధిస్తున్న సంస్థ శిశు మందిర్. నేను ఈ స్కూల్ లోనే చదువుకుని ఇంత వాడినయ్యానని కాలర్ ఎగరేసి చెప్పగలను. విద్య, సభ్యత, సంస్కారం, దేశభక్తి కూడా ఇక్కడే నేర్చుకున్నా. ధర్మ రక్షణ కోసం ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని ముందుకు వెళుతున్న. శిశు మందిర్ విద్యార్థులంతా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరుతున్నా. శిశు మందిర్ లను ఆదరించండి. ప్రోత్సహించండి.

## ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్వగృహంలో
# శ్రీ గోదా రంగనాథుల కళ్యాణ మహోత్సవం

**కరీంనగర్, జనవరి 6(నినాదం)**



ధనుర్మాసం చాలా విశిష్టమైనదని వివిధ రకాల పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ప్రత్యేకంగా శ్రీమహావిష్ణువును ఆరాధిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కలిసి స్థానిక క్రిస్టియన్ కాలనీలో గల వారి స్వగృహంలో నిర్వహించి నటువంటి శ్రీ గోదారంగానాధుల కళ్యాణ మహోత్సవం.ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతుని పూజా కార్యక్రమాలను చేయడం శుభఫలితాలు ఇవ్వడమే కాకుండా ఇంటికి భోగభాగ్యాలు లభిస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ భగవంతుణ్ణి ఆరాధించాలని ధర్మాన్ని అనుసరిస్తూ అభివృద్ధికి చేయూతనివ్వాలని చెప్పారు. పలు పురాణాలలో తెలపబడినటువంటి పూజా విధానాలను ఆచరించడమే కాకుండా ఇతరులకు తెలియపరచి.ఊ మాసంలో జరిగే అటువంటి శ్రీ గోదారంగనాధుని కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించుకుంటారని, ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. వైష్ణవ సాంప్రదాయం ప్రకారం ఈ కార్యక్రమాన్ని చాలా గొప్పగా అట్టహాసంగా వివిధ ప్రాంతాలలో నిర్వహించడం, ఆ ఆనమయితిని కొనసాగించడం జరుగుతుందని గుర్తు చేశారు. ధనుర్మాసం సందర్భంగా కరీంనగర్ లోని సప్తగిరి కాలనీలో గల శ్రీ కోదండ రామాలయం ఆధ్వర్యంలో ఈ సంవత్సరం నుండి నిర్వహింపబడుతున్న ఇంటింటా శ్రీ గోదారంగనాధుల కళ్యాణ మహోత్సవంలో భాగంగా కళ్యాణ కతువును నిర్వహించడం పూర్వజన్మ సుకృతమని అభిప్రాయపడ్డారు.వేదమంత్రాల మధ్య సాంప్రదాయబద్ధంగా శ్రేయోభిలాషులు, బంధుమిత్రుల సమక్షంలో నిర్వహింపబడినటువంటి మహోత్సవంలో భాగంగా గృహాన్ని వివిధ రకాల పుష్పాలతో మాలలతో చక్కగా అలంకరించి కళ్యాణ ఘట్టానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కే. గౌతమ్ రావు, వికాస తరంగిణి కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు, తుమ్మల రమేష్ రెడ్డి, కోదండ రామాలయం గౌరవ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్, గోనె రాజి రెడ్డి, కోదండ రామాలయం కార్యదర్శి, ముస్కు రాజి రెడ్డి , ఉమా రాణి , సిహెచ్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటిలకు రూ.3 కోట్ల73 లక్షలు మంజూరు

**వనపర్తి ప్రతినిధి, జనవరి 6 (నినాదం)**



వనపర్తి, పెబ్బేరు మున్సిపాలిటీలో వీధి దీపాలు, పలు కమ్యూనిటీ హాళ్లు, అంగన్వాడి భవనాల బలోపేతం, పలు కుల సంఘాల భవన నిర్మాణాలు తదితర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రూ.3కోట్ల 73 లక్షలు మంజూరు చేయించారు.ఈ నిధుల మంజూరితో రెండు మున్సిపాలిటీలలో లో మెకానిక్ యూనియన్ సంఘం భవనం, ఉపధ్యాయ సంఘ భవనం, కార్మిక సంఘ భవనం, రజక సంఘ భవనం, బీసీ కమ్యూనిటీ హాల్, పలు అంగన్వాడీలు, వీధి దీపాల ఏర్పాటు లాంటి పలు అభివృద్ధి చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అహర్నిశలు నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేసే శాసనసభ్యులు మేఘారెడ్డి కి పెబ్బేరు, వనపర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీలు**
**హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచె వేణు**

**జమ్మికుంట జనవరి 6 (నినాదం)**



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు హుజురాబాద్ రవాణా అధికారి కంచె వేణు సందర్భంగా ప్రతి ఒక్కరూ రహదారి భద్రతపై కనీస అవగాహన కలిగి ఉండాలని హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీలు విద్యార్థులలో అవగాహన పెంచడానికి, నియమాలపై చైతన్యం తీసుకురావడానికి నిర్వహించబడతాయి, ఇందులో ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, హెల్మెట్ /సీట్‌బెల్ట్ ధరించడం, మద్యం సేవించి నడపడం వంటి అంశాలపై విద్యార్థులు తమ ఆలోచనలను వ్యాసాల రూపంలో పంచుకుంటారని తెలిపారు. ప్రభుత్వ సంస్థలు, విద్యా సంస్థలు ఈ పోటీలను నిర్వహిస్తాయి, ముఖ్యంగా రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా వీటిని ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు.

**ముఖ్యమైన అంశాలు**

ట్రాఫిక్ నియమాలు: ఎరుపు లైట్ వద్ద ఆగడం, వేగ పరిమితులు పాటించడం, పాదచారులు నడిచే మార్గాలు (జీబ్రా క్రాసింగ్) వాడటం.
భద్రతా పరికరాలు: ద్విచక్ర వాహనాలకు హెల్మెట్, కార్లకు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించడం.
మద్యం, మొబైల్ వాడకం: మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ వాడటం ప్రమాదకరమని తెలియజేయడం గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.
వ్యవస్థీకృత రవాణా: ఆటోలు, బస్సుల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదు, సరైన పార్కింగ్ చేయాలి.
అవగాహన: ప్రమాదాల నివారణకు విద్యార్థులు, ప్రజలు బాధ్యత వహించాలని, సురక్షితమైన రోడ్లను నిర్మించాలని ప్రోత్సహించడం. పోటీల ఉద్దేశ్యం విద్యార్థులను బాధ్యతాయుతమైన రోడ్ యూజర్లుగా తయారు చేయడం జరుగుతుందని అన్నారు.
భవిష్యత్తు తరానికి రోడ్డు భద్రత ప్రాముఖ్యతను తెలియజేయడం. ప్రమాదాలను తగ్గించి, ప్రాణాలను కాపాడటం. ఈ పోటీలలో విద్యార్థులు తమ సృజనాత్మకతను ఉపయోగించి రోడ్డు భద్రతపై వ్యాసాలు, పోస్టర్లు, నినాదాలు రాస్తారు. హెల్మెట్లు ధరించని వాహనదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హెల్మెట్ వినియోగంపై వివిధ రూపాల్లో ప్రచార కార్యక్రమాలో పాల్గొన్న వివిధ శాఖాధికారులకు, రోడ్డు భద్రతపై నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో విజేతలుగా నిలచిన విద్యార్థులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో హుజరాబాద్ తస్మా అధ్యక్షులు వెంకటేశ్వర్, జిల్లా తస్మా నాయకులు కోరం సంజీవరెడ్డి, హుజురాబాద్ పాఠశాల నిర్వాహకులు సతీష్, రాజకుమార్,రవీందర్ రెడ్డి,రవీందర్ కిరణ్, కోటి రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ నాగరాజు హోంగార్డ్ బుర్ర సురేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం..





**గతానికంటే భిన్నంగా పట్టణాల అభివృద్ధి**
**రాష్ట్రంలోనే టాప్ మున్సిపాలిటీలుగా హుజురాబాద్, జమ్మికుంట**
**పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం నిధుల కేటాయింపు..**
**సమీక్ష సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్**

**జమ్మికుంట, జనవరి 6 (నినాదం)**

పట్టణాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ,వాటి అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని,హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండాఎగరడం ఖాయమని దానికి అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో ప్రణవ్ అధ్యక్షతన హుజురాబాద్,జమ్మికుంట పట్టణ నాయకులతో సమీక్ష సమావేశాన్ని,ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కార్యకర్తలకు,నాయకులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్,జమ్మికుంట పట్టణాల్లో పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని మేజర్,నగర పంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఎదిగిందని,వార్డుల్లో నెలకొన్న సమస్యలపై గతంలో అనేక ఫిర్యాదులు వచ్చాయని వాటి సమస్యల పరిష్కారానికి ఎస్డిఎఫ్ నిధుల నుండి కొంత నిధులు వెచ్చించామని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మున్సిపాలిటీలకు 15 కోట్లు కేటాయించగా దాంట్లో హుజురాబాద్,జమ్మికుంట ఉండడం రెండు మున్సిపాలిటీలకు కలిపి 30 కోట్లు ఇవ్వడం హర్షణీయమని,ఆ నిధుల్లో భాగంగా పట్టణంలో ఉన్న అనేక సమస్యలకు మాస్టర్ ప్లాన్ రూపొందించామని తెలిపారు.దాంతో పాటు జమ్మికుంట,హుజురాబాద్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రులకు చెరొక 15 లక్షలు మొత్తం 30 లక్షల నిధుల కేటాయింపు లాంటి పనులు శరవేగంగా పూర్తి చేశామని తెలిపారు.

**బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలకు ఆర్భాటం ఎక్కువ అభివృద్ధి తక్కువ..ప్రణవ్**

పట్టణాల్లో పేరుకుపోయిన సమస్యలకు ప్రధాన కారణం బీఆర్ఎస్,బీజేపీ పార్టీలేనని ఆర్భాటం తప్ప అభివృద్ధికి నిధులు కేటాయించలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు కర్రు కాల్చి వాత పెట్టాలని,మొన్నటి అసెంబ్లీ సాక్షిగా కనీసం సభా మర్యాదలు పాటించని కౌశిక్ రెడ్డి ఇక్కడ వారి అభ్యర్థులు మున్సిపాలిటీల్లో ఏం పాటిస్తారని ప్రశ్నించారు?2 ఎంపీలు,ఎమ్మెల్యే కలిసికట్టుగా చీకటి ఒప్పందంలో పనిచేసినా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కొనసాగించిన విజయదుందుభినే మున్సిపాలిటీలో కొనసాగుతుందని,వార్డుల అభివృద్ధితో పాటు రెండు మున్సిపాలిటీల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,ప్రభుత్వం కేటాయించిన నిధులు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నాయకులను,కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్,జమ్మికుంట పట్టణ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల అధ్యక్షులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జమ్మికుంట పుర పోరుకు సిద్ధం

**నాయకుల చుట్టూ ఆశావహుల ప్రదక్షణలు**
**పార్టీ బి ఫామ్ కోసం ఎదురుచూపులు**
**మాజీ లకు బీ ఫాంలు దక్కేనా.?**

**జమ్మికుంట జనవరి 6 (నినాదం)**




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగుతాయని వార్త బయటకు వెలబడడంతో ఆశావాహులు పురపాలక పోటీలో ఉండేందుకు సిద్ధమవుతున్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 50 వేల మందికి పైగా జనాభా ఉండగా పురుషుల ఓట్లు 15,560 ఉండగా మహిళల ఓట్లు 17,400 వరకు ఉన్నాయి. మున్సిపాలిటీలోని 30 వార్డులకు గాను కౌన్సిలర్ గా పోటీ చేసే ఆశావాహులు తమదైన శైలిలో వారి వారి వీధులలో ఓటర్ లిస్టులను తీసుకొని ఈసారి బరిలో నిలిచేందుకు ఇప్పటినుండే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. మున్సిపాలిటీకి సంబంధించిన కౌన్సిలర్ పోటీకి పార్టీ బీఫామ్ గుర్తులు ఉండగా ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ, బీఆర్ఎస్ పార్టీ, నుండి పోటీ చేయాలనుకునే ఆశావాహులందరూ ఇప్పటికే నాయకులతోపాటు వారికి దగ్గర సంబంధాలు ఉన్న ప్రజాప్రతినిధులతో తమ అభ్యర్థిత్వం గురించి పార్టీ నాయకుల వద్ద చర్చ కొనసాగుతుంది. దీనికి తోడు 30 వార్డులలో గతంలో ఉన్న రిజర్వేషన్లు కాకుండా ఈసారి రిజర్వేషన్లు మారుతాయని తెలియడంతో ఒకటి రెండు వార్డులలో పోటీ చేసేందుకు ఆశావాహులందరూ సిద్ధమవుతున్నారు. గతంలో కౌన్సిలర్ గా గెలుపొందిన వారితో పాటు ప్రతి వార్డు నుండి ఈసారి ఎక్కువగా యువత బరిలో ఉండేందుకు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే వారి వారి వీధులలో మృతి చెందిన కుటుంబాలతోపాటు ఆర్థికంగా కొద్దిగా వెనుకబడిన వారికి ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు వారికి తోడునీడగా ఉంటామని పోటీ చేసే అభ్యర్థులు విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం చేత ప్రతి వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు తమదైన శైలిలో పావులను కలుపుతూ అధినాయకుల వద్ద తమ గెలుపు గురించి చర్చించడంతోపాటు తమకు బీఫామ్ ఇవ్వాలంటూ అనుమతి కోరుతున్నట్లు తెలిసింది. ఈసారి ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఉన్న టిఆర్ఎస్ పార్టీ సైతం తమ గెలుపు గుర్రాలను పోటీలో ఉంచి చైర్మన్ పీఠం కైవసం చేసుకునేందుకు పావులు కదుపుతుండగా మరోవైపు బిజెపి పార్టీ అధినాయకులు బండి సంజయ్ ఈటల రాజేందర్ ఎలాగైనా ఈసారి జమ్మికుంట పట్టణంలో బిజెపి జెండా ఎగురవేయాలని యోచిస్తున్నట్లు తెలిసింది. దీనికి తగినట్టుగా 30 వార్డులలో బిజెపి పార్టీకి సంబంధించిన అభ్యర్థులు ఇప్పటికే సన్నాహక సమావేశాలను నిర్వహించడంతో పాటు ఏ వార్డులలో ఎవరు నిలబడితే ఓట్లు వస్తాయో తెలుసుకోవడం తోపాటు అ వార్డులోని సమాచారాన్ని పూర్తిగా తెలుసుకునే పనిలో నిమగ్నమైపోయారు. ప్రధానంగా గతంలో పోటీ చేసే వారే ఎక్కువ మంది పార్టీ వి ఫామ్ నుంచి పోటీ చేసే అవకాశాలు కనబడుతుండ గా యువత కూడా తమకు అవకాశం ఇవ్వాలంటూ తమ పార్టీకి విధేయుడు గా ఉంటూ పని చేశామని ఇన్చార్జిల వద్ద మరో పెట్టుకుంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రాగానే మున్సిపల్ ఎన్నికలు జమ్మికుంట పట్టణంలో ఈసారి రసవత్తరంగా మారనున్నాయి. ప్రజాబలంతో పాటు ఆర్థిక బలం ఉన్నవారు పోటీలో నిలబడాలని ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే జమ్మికుంటలో పలు ప్రధాన వీధుల వద్ద ఏఏ వార్డులలో ఏ అభ్యర్థులు నిలుచుంటారో చర్చ కొనసాగుతుండగా గెలుపుపై కూడా చర్చ కొనసాగుతుంది.

**మాజీ లకు బి ఫామ్ లో దక్కేనా...**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గతంలో కౌన్సిలర్ గా ఐదు సంవత్సరాల కాలం పాటు పదవిలో కొనసాగిన పలువురు కౌన్సిలర్లు రాజకీయంగా జరుగుతున్న పరిణామాల కారణంగా వేరువేరు పార్టీలలో వేరువేరు పార్టీలలో చేరారు. గతంలో అధికార పార్టీ నుండి గెలుపొందిన కౌన్సిలర్లకు ఈసారి పార్టీ మారిన తర్వాత ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బీఫాములు దక్కుతాయా అనే సందిగ్ధంలో ఉన్నారు. దీనికి తోడు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన కార్యకర్తలకు మాత్రమే అవకాశాలు కల్పిస్తామని ముఖ్యమంత్రితో సహా మంత్రులు మాట్లాడడంతో స్థానికంగా ఉన్న నాయకుల మధ్య గందరగోళ పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనప్పటికీ అధికార పార్టీకి చెందిన బీఫాంలో దక్కించుకునేందుకు స్థానికంగా ఉన్న తాజా మాజీ లతో పాటు ప్రస్తుతం బరిలో ఉండాలనుకున్న ఆశావాహులు తమదైన శైలిలో మంత్రులను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమైపోయారు.

## మద్యం మత్తులో వాహనం నడిపితే జైలుకే

### -బషీరాబాద్ వ్యక్తికి 7 రోజుల శిక్ష




**ఆర్మూర్, జనవరి 6 ( నినాదం ) :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్ గ్రామానికి చెందిన సక్కారం శంకర్ అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డారు. పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా ఆయనకు బ్రీత్ అనలైజర్ పరీక్ష నిర్వహించగా, పరిమితికి మించి మద్యం సేవించినట్లు రిపోర్టులో స్పష్టమైంది.దీనితో పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని ఆర్మూర్ కోర్టులో హాజరుపరిచారు.ఈ కేసును విచారించిన ఆర్మూర్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ భవ్యశ్రీ, నేరం రుజువు కావడంతో సక్కారం శంకర్‌కు ఏడు రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల తన ప్రాణంతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని ఈ సందర్భంగా న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ సందర్భంగా కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని, పట్టుబడితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

## బాల్కొండ లో 429 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ


### -కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం హామీని వెంటనే అందించాలి

### -మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్




**ఆర్మూర్, జనవరి 6 ( నినాదం) :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం రోజున భారీ ఎత్తున సంక్షమ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. బాల్కొండ నియోజకవర్గానికి చెందిన సుమారు 429 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మ మరియు షాదీ ముబారక్ చెక్కులను మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్వయంగా పంపిణీ చేశారు. పేదవాడి కళ్లల్లో ఆనందం కోసమే కేసీఆర్ ఈ పథకాన్ని తెచ్చారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం మేనమామలా అండగా నిలిచారని గుర్తు చేశారు.పేదవాడి ఇంట్లో ఆడబిడ్డ పెళ్లి భారం కాకూడదని, తన స్వీయ అనుభవంతో కేసీఆర్ ఈ అద్భుతమైన పథకానికి శ్రీకారం చుట్టారు. తొలుత ఎస్సీ, ఎస్టీలకు ప్రారంభించి, ఆ తర్వాత బీసీలు మరియు అన్ని వర్గాల పేదలకు దీనిని వర్తింపజేశారు. ?50,000తో మొదలైన ఈ సాయాన్ని ?1,00,116 కి పెంచి, ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించారు,c అని ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. అధికారంలోకి వస్తే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు గడుస్తున్నా, ఆ తులం బంగారం ముచ్చటే లేదు,c అని విమర్శించారు. మహిళలకు నెలకు ?2500 ఆర్థిక సాయం, ఆసరా పెన్షన్ ?4000 చేస్తామని చెప్పి మాట తప్పారని, దీనిపై అసెంబ్లీలో తాము ప్రశ్నించినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.ఎన్నికల హామీ ప్రకారం, ఈ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి కళ్యాణ లక్ష్మ అందుకున్న ప్రతి ఒక్కరికీ ఇప్పుడు కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు లక్ష రూపాయల చెక్కు తో పాటు తులం బంగారం వెంటనే పంపిణీ చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహిళా సోదరీమణులు ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని గమనించాలని, సమయం వచ్చినప్పుడు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజల పక్షన అసెంబ్లీ వేదికగా క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పోరాటం చేస్తామని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## పేద పాస్టర్లకు నిత్యవసర సరుకులు పంపిణీ...



**మంథని, జనవరి 6( నినాదం):**
మంథని పట్టణంలో సీయోను ప్రార్థన మందిరంలో మంగళవారం సువార్తమ్మ జ్ఞాపకార్థ కూడిక ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సువార్తమ్మ సమాజాన్ని తమ కుటుంబ సభ్యుల వలె భావించిందని కొనియాడారు. సువార్తమ్మ అనునిత్యం క్రీస్తు ప్రార్థనలతో ప్రజలందరికీ తన వంతు సాయం అందించిందని పేర్కొన్నారు. ఆమె దయ, సేవాభావం, విశ్వాస జీవితం అనేకమందికి ప్రేరణగా మారాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు అజ్మీరా దయా రాజు, దూడ మహేష్ కామ్పల్లి దాస్ జాన్ పాల్, సిరిపురం అబ్రహం, పాగే హనోక్, ఎలీషా తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ఓటరు జాబితా పై అభ్యంతరాలు నిర్ణీత గడువులో సమర్పించాలి

**నిర్మల్ ప్రతినిధి, జనవరి 06(నినాదం):**
మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితాపై ఉన్న అభ్యంతరాలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీలకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వేరు వేరుగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా తయారీ, అభ్యంతరాల స్వీకరణ, తుది జాబితా ప్రచురణ ప్రక్రియపై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, లోపాలు లేకుండా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మున్సిపాలిటీల వారీగా ఇప్పటివరకు ముసాయిదా ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలను సమీక్షంచి, వాటిని నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని తెలిపారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు తదితర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే ఈ నెల 9వ తేదీ వరకు సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు లేదా జిల్లా అధికారులకు ఫిర్యాదులు అందజేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.

## వార్డుల వారీగా ఓటరు జాబితాపై 9లోగా అభ్యంతరాలు అందించాలి

### -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 06(నినాదం):**
మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వార్డుల వారిగా ఓటరు జాబితాపై ఈ నెల 9వ తేదీ లోగా అభ్యంతరాలు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, (రెవెన్యూ) ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల ప్రదేశాల విషయంలో అభ్యంతరాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలకు సంబంధించిన ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించడం జరిగిందని, జాబితాలో పొందుపరిచిన వివరాలను ప్రతి ఓటరు పరిశీలించుకోవాలని తెలిపారు. జాబితాలో పేర్లపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల తొమ్మిదవ తేదీలోగా వ్రాతపూర్వకంగా సమర్పించాలని తెలిపారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 13 వేల 905 మంది ఓటర్లు ఉండగా 24 పోలింగ్ కేంద్రాలు, కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 51 వేల 25 మంది ఓటర్లు ఉండగా 83 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఏ వార్డులో ఉన్న ఓటరు అదే వార్డులో ఉండేలా వార్డు అధికారులు, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించడం జరుగుతుందని, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఈ నెల 10వ తేదీన తుది ఓటరు జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు ఓటరు జాబితా పై సహకరించాలని, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల ప్రాంతాలపై అభ్యంతరాలు ఉన్నట్లయితే వెంటనే సమర్పించాలని, ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని తెలిపారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. టి పోల్ యాప్ లో వార్డుల వారీగా ఓటరు జాబితా పరిశీలించుకోవచ్చనీ, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే వార్డులో ఉండే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకురావాలని తెలి పారు. ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూతు స్థాయి ఏజెంట్లు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీల కమిషనర్లు గజానన్, రాజేందర్, పట్టణ ప్రణాళిక అధికారి యశ్వంత్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో 65 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ

**ఖమ్మం ప్రతినిధి జనవరి 06: (నినాదం):**
ఖమ్మం జిల్లాలో సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న జూనియర్ పం చాయతీ కార్యదర్శుల క్రమబద్ధీ కరణ కల నెరవేరింది.జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 65 మంది జూనియర్ పంచాయతీ కార్యద ర్శులకు గ్రేడ్‌ఉ×ం రెగ్యులర్ ఉత్త ర్వులను జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కలెక్టర్ శ్రీజ మంగళవారం అధికారికంగా అంద జేశారు.ఈ సందర్భంగా టిఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు అలాగే పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ నాయకులు మాట్లాడుతూ,.. నిబం ధనల ప్రకారం అర్హత పొందిన ప్రతి ఒక్కరికీ రెగ్యులరైజేషన్ ఉత్తర్వు లు అందేలా చొరవ చూపినందుకు జిల్లా కలెక్టర్ కి, అడిషనల్ కలెక్టర్ కి జిల్లా పంచాయతీ అధికారి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం పంచాయ తీ కార్యదర్శుల ఉద్యోగ భద్రతకు, గ్రామ పరిపాలన బలోపే తానికి దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.

**టిఎన్జీవోస్ అండతో సాధ్యమే....**
తమ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అండగా నిలిచి రెగ్యు లరైజేషన్ ఉత్తర్వులు వచ్చేలా సహకరించిన ఖమ్మం జిల్లా టిఎ న్జీవో అధ్యక్షులు గుంటుపల్లి శ్రీని వాసరావు కి పంచాయతీ కార్య దర్శులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఏ సమ స్య వచ్చినా పంచాయతీ



కార్యద ర్శులకు టిఎన్జీవో పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చినం దుకు శ్రీనివాసరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.పంచాయతీ సెక్రటరీ సెంట్రల్ ఫోర మ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ వెంకట రమణ, జిల్లా అధ్యక్షులు ఫజల్, ట్రెజరర్ వినోద్, ఖమ్మం జిల్లా బాధ్యులు వల్లపు వెంకన్న, ప్రభాక రాచారి, అస్లాం, రుక్మారావు, శంకర్, నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.రెగ్యులర్ ఉత్తర్వులు అందుకున్న 65 మంది పంచాయ తీ కార్యదర్శులు సంతోషం వ్యక్తం చేస్తూ,రెట్టింపు ఉత్సాహంతో గ్రామాల అభివృద్ధికి అంకితభా వంతో పనిచేస్తామని తెలిపారు.

## సురక్షత ప్రయాణం కోసం రహదారి నిబంధనలు పాటించాలి

**చింతపల్లి, జనవరి 6 (నినాదం) :** జాతీయ రహదారిపై ప్రయాణించేవారు సురక్షతంగా గమ్యం చేరడానికి రహదారి నిబంధనలను పాటించాలని స్థానిక ఎస్సై ముత్యాల రామ్మూర్తి అన్నారు. మండలంలోని గొడకండ్ల గ్రామ పరిధిలోని వి.టి నగర్ లో జాతీయ రహదారి భద్రత పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వాహన చోదకులకు మంగళవారం ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. ప్రధానంగా వాహన చోదకులు మద్యం సేవించి వాహనం నడపరాదని ఆయన సూచించారు. హెల్మెట్ లేనిదే పెట్రోల్ బంకులలో పెట్రోల్ పోయడం జరుగదని ఆయన చెప్పారు. అదేవిధంగా తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలను ఇవ్వరాదని ఆయన అన్నారు. రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తూ, ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ , కారు డ్రైవర్లు విధిగా బెల్టు




ధరించాలని ఆయన సూచించారు. ఎవరికివారు రోడ్డు నిబంధనలు పాటించినట్లయితే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఆయన అన్నారు.

## పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### - సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 6 (నినాదం) :** నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి , పెండింగ్‌లో ఉన్న పలు కీలక ప్రజాసమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై మంగళవారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డితో కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి అర్బన్ నియోజకవర్గంలో 20ఉ25 ఎకరాల స్థలం లభించడం కష్టంగా ఉన్న నేపథ్యంలో 10ఉ12 ఎకరాల్లోనే ఏర్పాటు చేసే వెసులుబాటును పరిశీలించాలని కోరారు.అమృత్ పథకం కింద కొనసాగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ వర్క్స్ పనులు నత్తనడకన సాగుతున్నాయని, వాటిని వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. నిజామాబాద్‌ను సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్మాణంలో ఉన్న కళాభవన్‌కు అదనంగా రూ.66 కోట్ల నిధులు విడుదల చేయాలని కోరారు. అలాగే, బస్టాండ్ ఆధునీకరణకు మంజూరైన నిధులను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సీడీపీ నిధులను తక్షణమే విడుదల చేసి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రికి రోజూ సుమారు 2,000 కు పైగా అవుట్ పేషెంట్లు వస్తుండగా, సిబ్బంది కొరత వల్ల రోగులు ఇబ్బంది పడుతున్నారని, ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు తీసుకొని అన్ని ఖాళీలను భర్తీ చేయాలన్నారు. గతంలో మంజూరైన నిజామాబాద్ మాస్టర్ ప్లాన్‌ను అమలు చేయాలని, అలాగే 2015లో దరఖాస్తు చేసుకున్న ఇండ్లు లేని నిరుపేదలకు పెండింగ్ ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో జాప్యం లేకుండా చూడాలని కోరారు. వీటన్నింటిపై సానుకూలంగా పరిశీలిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తా

**వనపర్తి ప్రతినిధి, జనవరి 6 (నినాదం):** పాఠశాలలో వీలైనంత తొందరగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తానని సర్పంచ్ నక్క బంగారయ్య యాదవ్ చెప్పారు.మంగళవారం గోపాల్ పేట మండలం పోలికేపాడు గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఉప సర్పంచ్ జంపన్న తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు కావలసిన అవసరాలపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నక్క బంగారయ్య యాదవ్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పాఠశాలకు కావలసిన అవసరాలను మా దృష్టికి తేవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని ఆయన రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమంలో గ్రామస్తులు వడ్డేమాన్ వెంకటస్వామి, బదుగం ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## సింగరేణి కీర్తిని కోలిండియా స్థాయిలో చాటాలి

### -ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్

### -అట్టహాసంగా కంపెనీ లెవల్ హాకీ పోటీలు షురూ



**గోదావరిఖని, జనవరి 06(నినాదం):**
సింగరేణి క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి కోలిండియా స్థాయిలో సంస్థ చాటాలని రామగుండం రీజియన్-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో సింగరేణి వర్క్ ఫీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంపెనీ స్థాయి హాకి పోటీలకు జీయం ముఖ్య అతిధిగా హాజరై పాల్గొన్నారు. ముందుగా జెండా అవిష్కరణ చేసి టాస్ వేసి, క్రీడాకారులను పరిచయం చేసుకొని హాకి క్రీడా పోటీలను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సింగరేణి స్థాయి వార్షిక హాకి క్రీడా పోటిల్లో క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని కనబరిచి కోలిండియా స్థాయిలో రాణించాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ క్రీడాస్ఫూర్తిని అలవార్చుకోవాలని సూచించారు. పోటీల్లో గెలుపోటములు సహజమాని ఓటమితో నిరుత్సాహపడకుండా నిత్య సాధన చేస్తే గెలుపు కైవసం అవుతుందని అన్నారు. క్రీడాలతో స్నేహాభావం పెంపోందుతుందన్నారు. క్రీడలు జీవితంలో ఎదుగుదలకు ఆత్మ స్థైర్యానికి దోహదపడతాయని, ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని పొందాలని, ఓడిన వారు గెలిచిన వారిని స్ఫూర్తిగా తీసుకొని లోటుపాట్లను సవరించుకొని ముందుకు సాగాలని తెలిపారు. రెండు రోజుల పాటు జరుగు ఈ పోటీల్లో ఆర్జీ-1,2,కొత్తగూడెం కార్పోరేట్ ఏరియాలు జట్లుగా, అలాగే మందమర్రి, బెల్లంపల్లి శ్రీరాంపూర్, ఆర్జీ-3, భూపాలపల్లి, మణుగూరు, ఇల్లందు ఏరియాలు జట్లుగా తలపడనున్నాయని నిర్వాహకులు తెలిపారు.అనంతరం గతంలో ఆర్జీ-1, వివిధ ఏరియాల నుండి హాకి పోటిలలో కోల్ ఇండియా స్తాయిలో రాణించి ఉత్తమ ప్రతిభ కనపరచిన సీనియర్ హాకి క్రీడాకారులను శాలువాతో సన్మానించి పూల బొకేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య ,ఎస్ ఓటు జియం కే.చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధులు పెరుమాళ్ళ శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, డబ్ల్యూపీఎస్ అండ్ గేమ్స్ గౌరవ కార్యదర్శి హనుమంతరావు, ఎక్ష ప్లోరేషన్ డిజియం రమేష్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి, వివిధ ఏరియాల స్పోర్ట్స్ సూపర్ వైజర్స్ జాన్స వెస్లీ, సి.హెచ్ అశోక్, పర్స శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, హెచ్ రమేష్, కొ ఆర్డినేటర్ సామల సత్యనారాయణలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు



**మంథని, జనవరి 6 (నినాదం):**
రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి తీవ్ర గాయాలైన సంఘటన పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది.ముత్తారం మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన బుదారపు కనుకయ్య (57) అనే వృద్ధుడు తన ఎక్స్‌ఎల్ ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం బేగంపేట నుండి పని ముగించుకొని ఇంటికి తిరుగు ప్రయాణమవుతున్న క్రమంలో మంథని మున్సిపాలిటీ పరిధిలోని లక్కేపూర్ క్రాస్ వద్ద మంథని నుండి పెద్దపల్లి వైపు వెళ్తున్న బొలెరో వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కనుకయ్య రెండు కాళ్లు విరిగి పోయాయి. గాయపడ్డ కనుకయ్యకు మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఆనంతరం గోదావరిఖని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడంతో పాటు ప్రమాదానికి కారణమైన బొలెరో వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. గాయపడ్డ కనుకయ్యకు భార్య కనుకమ్మతో పాటు ఇద్దరు కుమారులున్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 6 (నినాదం):** ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనుల్ని వేగంగా పూర్తి చేసి అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. వైద్య కళాశాల భవనంతో పాటు, మెన్స్ వసతి గృహ భవనాన్ని, మెస్, పార్కింగ్ ఏరియాను కూడా పరిశీలించి ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఫిబ్రవరి 15వ తేదీ



లోపు పూర్తి చేసి అప్పగించే విధంగా పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల భవన పనులు చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో ఏమాత్రం ఆలస్యం చేయకుండా మిగతా పనులను అనుకున్న గడువులోపు పూర్తి చేయాలన్నారు. మెన్స్ హాస్టల్ భవనాన్ని సందర్శించిన కలెక్టర్ వైద్య విద్యార్థులకు కల్పించిన సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులకు ఆడుకోవడానికి మైదానాన్ని చదును చేసి సౌకర్యంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్అండ్‌బి కార్యనిర్వాహక ఇంజనీర్ దేశ్యా నాయక్, ప్రభుత్వం వైద్య కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్ ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

# సర్పంచ్ ఎన్నికలు గెలవడం ఛాలెంజ్

**నా సర్వ శక్తులు ఉపయోగించి మీకు సహాయ సహకారం అందిస్తా**

**కేసీఆర్ హయాంలో గ్రామాలను ముత్యంలా తీర్చిదిద్దారు**

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**





**సిద్దిపేట జనవరి 6 నినాదం:** సిద్దిపేట పట్టణంలోని రెడ్డి సంక్షమ సంఘం లో మంగళవారం నూతనంగా ఎన్నికైన సిద్దిపేట నియోజక వర్గ సర్పంచులకు,ఉప సర్పంచులకు ఆత్మీయ సత్కారం కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలు గెలవడం ఛాలెంజ్ అని ప్రజల నమ్మకం పొందిన వారిని గెలిపించారు. అన్నారు సర్వ శక్తులు ఉపయోగించి సర్పంచ్ లకు సహాయ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కేసీఆర్ హయాంలో గ్రామాలను ముత్యంలా తీర్చిదిద్దారు.అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేండ్ల నుండి గ్రామాలను మురికి కుప్పాలుగా మార్చారు అన్నారుఎకేసీఆర్ హయాంలో దేశంలో అవార్డ్ లు ప్రకటిస్తే తెలంగాణ పేరు ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వం లో అవార్డ్ ల పేరే లేకుండా పోయింది.అన్నారు రెండెండ్ల కాంగ్రెస్ పాలన లో పేరుకుపోయిన చెత్తను తీసే బాధ్యత ప్రస్తుత సర్పంచులపై పడిందన్నారు. కేసీఆర్ గ్రామాలకు ప్రతినెల డబ్బులు వేశారు.అన్నారురేవంత్ రెడ్డి గ్రామాలకు నిధులు ఇవ్వాలి.అన్నారు గతంలో ప్రతిపక్షంలో ఉండి కూడా అభివృద్ధి చేసుకున్నాం అన్నారు రేవంత్ రెడ్డి జుట మాటలు మాట్లాడు తున్నారు.అని సిద్దిపేట ను విద్యాలయాలకు, ఆలయాలకు నిలయంగా, రిజర్వాయర్ లకు నిలయంగా మార్చు కున్నాము.అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# మద్యం మత్తులో వాహనం నడిపితే జైలుకే

**బషీరాబాద్ వ్యక్తికి 7 రోజుల శిక్ష**



**ఆర్మూర్, జనవరి 6 ( నినాదం ) :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలం బషీరాబాద్ గ్రామానికి చెందిన సక్కారం శంకర్ అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డారు. పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా ఆయనకు బ్రీత్ అనలైజర్ పరీక్ష నిర్వహించగా, పరిమితికి మించి మద్యం సేవించినట్లు రిపోర్టులో స్పష్టమైంది. దీనితో పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని ఆర్మూర్ కోర్టులో హాజరుపరిచారు.ఈ కేసును విచారించిన ఆర్మూర్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ భవ్యశ్రీ, నేరం రుజువు కావడంతో సక్కారం శంకర్‌కు ఏడు రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల తన ప్రాణంతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని ఈ సందర్భంగా న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ సందర్భంగా కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని, పట్టుబడితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

## తెలంగాణ రాష్ట్రానికే మైసిగండి ఆదర్శం

**రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వినతి**



**మహేశ్వరం, జనవరి6(నినాదం) :** తెలంగాణ రాష్ట్ర కు మైసిగండి ఆదర్శంగా తీసుకోవాలని, సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ ప్రేమ జవహర్ లాల్, ఉప సర్పంచ్ హిరా సింగ్, యాట నర్సింహ, మాజీ వర్డ్ సభ్యులు తులసి రామ్ నాయక్, సాయి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు గ్రామపంచాయతీ, పలు గ్రామాల ప్రజలు సీనియర్ నాయకుల, కార్యకర్తల, అభిమానులతో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు మర్యాదపూర్వకంగా కలిసి మైసిగండి లో బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేస్తూ సమస్య పరిష్కరించాలని, పూల బొకే అందజేస్తూ, శాలువాతో ఘనంగా సత్కరిస్తూ ఆంగ్ల నూతన సంవత్సరం శు భాకాంక్షలు తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. మైసిగండి లోని అభివృద్ధి సంక్షమ పథకాల c ఎల్లవేళలా సీఎం చొరవ తీసుకుంటుందని కొనియాడారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని ప్రజాసంక్షమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. సంక్షమ పథకాలు అమలు జరుగుతుందని ప్రజలు సీఎం రేవంత్ రెడ్డి ను ఆదరిస్తున్నారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కార్యకర్తలు అభిమానులు పెద్దలు బంధువులు మిత్రులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు

## ట్రాన్స్ ఫార్మర్‌ను తొలగించాలి



**అల్వాల్, జనవరి 6 (నినాదం):** ప్నైల్ హాస్పిటల్ లేన్‌లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్ అధికారులతో కలిసి కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ట్రాన్స్‌ఫార్మర్ కారణంగా స్థానికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు నివాసితులు తెలపడంతో స్పందించిన సీఈ ప్రభాకర్, ట్రాన్స్‌ఫార్మర్‌ను తగిన స్థలానికి మార్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీఈ ప్రభాకర్, డీఈ సుబ్బారెడ్డి, ఏడీ రామచారి, ఏఈ రాజేశ్, లైన్‌మెన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## వేర్ హౌస్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



**వికారాబాద్, జనవరి 6(నినాదం ):** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం వికారాబాద్ పట్టణం లో గల తహసీల్దార్ కార్యాలయం నందు ఉన్న వేర్ హౌస్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ సందర్శించి పరిశీలించారు. కలెక్టర్ తో పాటు ట్రైని కలెక్టర్ హర్ష చౌదరి, ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి, ఆర్ డి ఓ వాసు చంద్ర, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నెమత్ హాలీ ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టాలి

**డిఆర్డిఓ పిడి జగదేవ్ ఆర్య అన్నారు**



**సిద్దిపేట (దుబ్బాక) నినాదం:** మిరుదొడ్డి మండలం లో ఎంపీ డీవో కార్యాలయం, వికలాంగుల పునరావాస కేంద్రాన్ని సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబాలను గుర్తించి ఇల్లు లేని వారికి ఇళ్లను నిర్మించేలా చూడాలన్నారు. అరులైన వారికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరిని అందించడం జరుగుతుందన్నారు మంజూరైన ఇళ్లను 100% చేయవలసిన బాధ్యత అధికారులపై ఉందని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ల బిల్లులను చెల్లిస్తామని ఆయన సూచించారు. వికలాంగుల పునరావాస కేంద్రాన్ని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వికలాంగులకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకునే విధంగా కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ డిపిఎం విద్యాసాగర్ ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఏపీవో సుభాష్, టెక్నికల్ అసిస్టెంట్లు పరిసరాములు, యాదవ రెడ్డి తో పాటు ఐపి సిసి మన్నెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వృక్షశాస్త్ర పుస్తక ఆవిష్కరణ

**సిద్దిపేట (నినాదం):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ కళాశాలలో వృక్షశాస్త్ర పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి సునీత వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి అయోధ్య రెడ్డి ఆధ్వర్యంలో వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రాణి కొమ్మిడి రచయితగా మారిన సిలబస్ కు అనుగుణంగా ఒకటి రెండవ సెమిస్టర్ వృక్షశాస్త్ర సిలబస్ ఆధారంగా కొత్త పుస్తకాన్ని ఆవిష్కరించారు. జేటిఎస్ పబ్లికేషన్ వారు ప్రచురించగా రచయితగా డాక్టర్ రాణి కొమ్మిడి వ్యవహరించారు దీనివలన డిగ్రీలో జాయిన్ అయిన విద్యార్థిని విద్యార్థులకు మారిన సిలబస్ ఆధారంగా సులభమైన పద్ధతిలో సిలబస్ రూపొందించి అందించడం ద్వారా వారు దీనిని వినియోగించుకోవచ్చని వివరించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి సునీత వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి అయోధ్య రెడ్డి డాక్టర్ రాణిని అభినందించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు,జశీజు, ×ూాజ ఏశీశీతీఎఅఫ్‌శీతీ, వృక్షశాస్త్ర అధ్యాపకులు పాల్గొన్నారు

## పట్టా మార్పిడి చేయాలంటూ అర్ధ నగ్న ప్రదర్శనతో నిరసన



**వికారాబాద్, జనవరి 6(నినాదం):** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట సత్యం అనే వ్యక్తి మంగళవారం అర్థ నగ్నంగా మారి హల్చల్ చేశారు. తన తండ్రి అన్మయ్య నుండి వస్తున్న భూమిని విరాసత్ కు అప్లై చేసుకున్న సత్యం విరాసత్ ఫైల్ ను ముందుకు పంపించడం లేదంటూ అర్ధనగ్నంగా కార్యాలయం ముందు హంగామా చేశాడు. మండల తాసిల్దార్ ఈ భూమి వివాదంలో ఉన్నందున విరాసత్ చేయడం సాధ్యం కాదని అధికారులు నచ్చ చెప్పినా కూడా వినకుండా హంగామా చేయడాన్ని కొనసాగించారు. సత్యం తండ్రి హనుమయ్య కు ముగ్గురు భార్యలు ఉన్నందున ఈ భూమి విరాసత్ చేయడానికి ఇబ్బంది ఉన్న తరుణంలో తండ్రి చనిపోయిన అనంతరం రెండో భార్య ఈశ్వరమ్మ కుమారుడు ఈ చర్యకు పూనున్నారు.

# అమెరికా వైఖరికి నిరసనగా జవహర్ నగర్‌లో ప్రజాసంఘాల ధర్నా

**మధురో దంపతులను వెంటనే విడుదల చేయాలి**

**ఇఫ్టు షేక్షవలి, సిపిఎం నగేష్, తోటపల్లి శంకర్ లు డిమాండ్**





**జవహర్ నగర్, జనవరి 6 (నినాదం):** లాటిన్ అమెరికా దేశానికి చెందిన వెనుజువేలా రాజధాని కరాకస్ పై అమెరికా సామ్రాజ్యవాద దాడిని ట్రంప్ చేపట్టిన వైమానిక రహస్య సైనిక చర్యలను ఖండించాలని జవహర్ నగర్ పరిధిలో మంగళవారం వివిధ పార్టీల నాయకులు ప్రజా సంఘాలు ఖండించాయి. జవహర్ నగర్ పరిధిలోని బాలాజీ నగర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ట్రంప్ వైఖరికి నిరసనగా మంగళవారం డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ వెనిజులాపై అమెరికా జరిపిన దాడులు అభివృద్ధి చెందుతున్న మూడవ ప్రపంచ దేశాల ప్రజలపై జరిపిన దాడేననీ అభివర్ణించారు. అమరికాలో మాదపద్రవ్యాలను చేరవేస్తున్నారనే పేరిట వెనుజువేలా అధ్యక్ష భవన్ పై మెరుపు దాడులకు పాల్పడి రెండు గంటలలోనే మధురో అతని భార్యను బంధించి తీస్కుళ్లడాని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ దాడిలో సైనికులతో పాటు ప్రజలు మరణించారని వందలాది మంది గాయపడ్డారని గుర్తు చేశారు. గతంలో కూడా ఇలాంటి అసత్య ఆరోపణలతో ఇరాక్ లివియా అఫ్గాన్ లాంటి దేశాలతో ఇలాంటి దాడులకే పాల్పడ్డారని నేడు కొలంబియా క్యూబా లాంటి దేశాల ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచంలోనే ఎక్కువ చమురు నిల్వలు ఉన్న దేశం వెనుజువెలా అని వాటిని కొల్లగొట్టేందుకే డ్రగ్స్ టెర్రరిజం అనే ముద్ర వేసి ఆ దేశ సార్వభౌమత్వాన్ని కాలరాయడం మంచిది కాదని హితవు పలికారు. అంతర్జాతీయ చట్టాలను సైతం లెక్కచేయక అమెరికా సామ్రాజ్యవాది ట్రంప్ అనైతిక చట్టవిరుద్ధమైన చర్యలను ప్రజలందరూ ఖండించాలని తెలిపారు. న్యూయార్క్ జైల్లో అక్రమంగా నిర్బంధించిన మధురో ను అతని భార్యను విడుదల చేసి వెనిజులాలో మోహరించిన సైనిక బలాలను వెనుకకు మల్లెలా అమెరికాపై ఒత్తిడి తీసుకురావాలని తెలిపారు. చమురు నిల్వలు అపారసంపదలు ఉన్న దేశాలపై తన ఆధిపత్యాన్ని ప్రదర్శించే క్రమంలో చేస్తున్న అన్ని రకాల అహంకా పూరితమైన చర్యలను దురాక్రమలను యుద్ధ బెదిరింపులను ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని ప్రపంచ శాంతి లో భాగంగా మానవ మనుగడ కు పూనుకోవాలని కోరారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడవ ప్రపంచ దేశాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టు కన్వీనర్ షేక్షవలి, సిపిఎం శివన్నారాయణ, బాలు, సిపిఐ దర్శనం యాదగిరి, తోటపల్లి శంకర్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ కలేశా, అల్లూరి సావిత్రి, పద్మ, యాదగిరి, మల్లికా, స్వరూప, రవి నాయక్, ఎల్లన్న, రాములు, బాలరాజు, సయ్యద్ ,అబ్దుల్, వెంకటాద్రి, పాషా మియా, మదన్మోహన్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత దశరథ్ నాయక్



**జనవరి 6 (నినాదం) :** కడ్తాల్ మండల కేంద్రంలోని పెద్ద వేములోని బావి తండా లో మూడు రోజుల క్రితం అనారోగ్యతో చనిపోయిన కోర్ర బిచ్చ నాయక్.ఈ విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ శ్వేతా భూనాథ్ ద్వారా తెలుసుకున్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ గారు వెంటనే మృతుని మరణాన్ని చింతిస్తూ కోర్ర బిచ్చ నాయక్ కుటుంబ సభ్యులను ప్రమార్శించి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ వారికి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తక్షణమే 5000 వేల రూపాయలను తమ వంతు సహాయంగా కుటుంబ సభ్యులను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపీనాయక్ మాజీ సర్పంచ్ శ్వేతబునాద్ మాజీ ఉపసర్పంచ్ ఘస్య నాయక్ నాయకులు రాములు శీను శంకర్ సక్రు మోహన్ పుల్యా నాయకులు తదితరులు పాల్గొన్నారుం

## వెనిజులా అధ్యక్షుడుని బంధించడం బరితెగింపే : సిపిఎం



**కూకట్ పల్లి, జనవరి 6 (నినాదం) :** వెనిజులా అధ్యక్షడిని బంధించడం సామ్రాజ్యవాద దేశమైన అమెరికా బరితెగింపే అవుతుందని సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ అన్నారు. అమెరికా చర్యకు వ్యతిరేకంగా కూకట్ పల్లిలో మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాజశేఖర్ మాట్లాడుతూ ఒక దేశం మీద మరో దేశం ఆధిపత్యం చేయడం సరైనది కాదన్నారు. వెనిజులా అధ్యక్షుడు నికోలాస్ మధురో ఆయన సతీమణిని బంధించడం వెనక అమెరికా సామ్రాజ్యవాద పోకడలు ఉన్నాయన్నారు. వెనిజులా దేశంలో అత్యధికంగా ఆయిల్ ఉత్పత్తి అవుతుందని దానిని దోచుకోవడం కోసమే అమెరికా ఈ బరితెగింపుకు పాల్పడిందని విమర్శించారు. వెనిజులపై దాడి చేసి 40 మందిని హతమార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరిన్ని దేశాలకు కూడా ఇదే గతి పడుతుందని హెచ్చరించడం చూస్తుంటే దేశాల మధ్య యుద్ధాలు తీసుకురావడానికి అమెరికా కుట్ర పన్నుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. అప్రజాస్వామికంగా కిడ్నాప్ చేసిన వెనిజులా అధ్యక్షుడు ఆయన సతీమణిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచ దేశాలన్నీ వెనిజులాకు మద్దతుగా నిలుస్తుంటే భారత ప్రధాని మాత్రం మౌనంగా ఉండటం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సుంకాల పేరుతో భారతదేశాన్ని కూడా పదేపదే కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నప్పటికీ ప్రధాని నోరు విప్పడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోడీ వెనిజులాకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బి రాములు, చిన్నయ్య, సోమయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఎస్పీ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు.. ముగ్గులు పెట్టు.. పట్టు చీర పట్టు..

**సొంటి రెడ్డి పున్నారెడ్డి**




**కుత్బుల్లాపూర్, జనవరి6 (నినాదం) :** ఓ ఛానల్ దినపత్రిక, శ్రీఎస్‌పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు, ముగ్గుల పోటీలు నిర్వహించబడుతున్నాయని శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అండ్ ఫౌండర్ సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. జనవరి 10వ తేదీ శనివారం ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి శ్రీ ఎస్పీఆర్ గ్లోబల్ స్కూల్ ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని ప్రకటనలో తెలిపారు. ఉత్తమ ముగ్గులు వేసిన వారికి మొదటి మూడు బహుమతులు ఇవ్వబడునని, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు ఇవ్వబడుతాయని ఆయన వివరించారు. ముగ్గుల పోటీలో పాల్గొనేవారు తప్పనిసరిగా సాంప్రదాయ వస్త్ర దారణలో (చీర) రావలెనని సూచించారు. ముగ్గుల పోటీలలో పాల్గొనదలచిన వారు కావలసిన రంగులు, ముగ్గు పిండి మొదలైన సామగ్రిని పోటీలలో పాల్గొనేవారే తీసుకురావలెనని పున్నారెడ్డి వివరించారు.

# మండలంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

**హెల్మెట్ వాడకం పై పోలీసులు ర్యాలీ**



**దమ్మపేట, జనవరి 6(నినాదం):** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సీఐ నాగరాజు, ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ప్రధాన రహదారి లో హెల్మెట్ వాడకం పై అవగాహన కార్యక్రమంలో చేపట్టారు. దీనిలో భాగంగా మోటార్ సైకిల్ పై దమ్మపేట సెంటర్ నుండి మందలపల్లి వరకు గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, రోడ్డు భద్రతపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

**రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి ఎస్సై సాయి కిషోర్ రెడ్డి...**

రోడ్డు భద్రత నియమ నిబంధనల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై సాయికిషోర్ రెడ్డి అన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల అనేక మంది తమ విలువైన ప్రాణాలు కోల్పో తున్నారని, ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు తప్పకుండ పాటించాలన్నారు. ముఖ్యంగా యువత అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ కచ్చితంగా ధరించి, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల భద్రత రక్షణ ప్రధాన ధ్యేయంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్సై బాలస్వామి, పోలీస్ స్టేషన్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



బుధవారం, తెలంగాణ
07 జనవరి 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## భారత గడ్డపై సిపిఐకి 100 ఏళ్లు పూర్తి




**మిర్యాలగూడ జనవరి 6 (నినాదం):** భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల అఖిలభారత స్థాయి ముగింపు ఉత్సవాలు జనవరి 18న 2026 ఖమ్మంలో లక్షలాదిమందితో సిపిఐ పార్టీ బహిరంగ సభ 40 ప్రపంచ దేశాలు ప్రతినిధులు హాజరవుతున్నారని వారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. మా సభ పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ పేదలింక పేదలుగా అవుతున్నారని రైతులను కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చే చట్టాలు తెచ్చారు వీటి రద్దు కొరకు సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతుందని దేశంలో కమ్యూనిస్టుల ఐక్యత వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఐక్యత గురించి సిపిఐ నిరంతరం కృషి చేస్తుందని వారన్నారు ఖమ్మంలో జరిగే ఈ భారీ బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు శ్రేయోభిలాషులు రైతులు వ్యాపారులు ఉద్యోగులు కార్మికులు అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని వారన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అంజన్న పెళ్లి రామలింగం మండల సమితి సభ్యులు ఎండి సయ్యద్ వలపట్ల వెంకన్న దాసర దుర్గమ్మ ఎస్కే షమీం బంటు రాజేశ్వరి బంటు బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల వాఖ్యలు ఖండిస్తున్నాం

### సీపీఐ పార్టీ మండల నాయకులు ఎస్కే సాహెబ్



**గుండాల, జనవరి 6 (నినాదం):** మండల కేంద్రంలో మంగళవారం సీపీఐ మండల నాయకులు ఎస్కె సాహెబ్ మాట్లాడుతూ బిజెపి నాయకుడు బైరెడ్డి ప్రభాకర్ రెడీ కమ్యూనిస్టుల చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు గారిని విమర్శించే స్థాయి బైరెడ్డికి లేదని, అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గారు ఉపాధి హామీ చట్ట సవరణలు,చట్టం యొక్క అసలు ఉద్దేశాన్ని దెబ్బతీస్తాయని, రాష్ట్రాలకు భారాన్ని పెంచుతాయని, హక్కులను హరించే విధానాన్ని ప్రశ్నించడం కూడా నేరంగా బీజేపీ నాయకులకు కనబడుతుందని అన్నారు.,కేంద్రంలోని మోడీ షా నియంతృత్వ వ్యవహారిస్తున్నారని,ఆ నియంతృత్వ పోకడలు తెలంగాణ లో సాగవన్నారు, జీవించే హక్కు హరిస్తూ ఆపరేషన్ కగార్ పేరుతో డెడ్ లైన్ పెట్టి మరి మావోయిస్టులను అంతమొందించే విధానాన్ని,ఎన్కౌంటర్ లను గురించి,ప్రజలు జీవించే హక్కుల గురించి అసెంబ్లీలో మాట్లాడితే బిజెపి నాయకులు, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కమ్యూనిస్టుల సీట్ల గురించి మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. కమ్యూనిస్టు పార్టీలకు సీట్ల ఉన్న లేకున్న ప్రజల కోసం ప్రజా పోరాటాలు చేస్తాయని, విచిన్నకర రాజకీయాలను ఎండగట్టుతూ,ప్రజలకు అండగా ఉండేది కమ్యూనిస్టులే అన్నారు. బిజెపి అవలంభిస్తున్న ఇలాంటి నియంతృత్వ విధానాలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు,మేధావులు, యువత ఖండించాలని కోరారు.

## అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

### మండల బిజెపి పార్టీ

### ఉపాధ్యక్షుడు లింగమల్ల సడవలిరావు



**మహాముత్తారం, జనవరి 06(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన వారికే మంజూరి చేసి తక్షణమే ప్రారంభించాలని మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు లింగమల్ల సడవలిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా పేదోడి సొంతింటి కల నెరవేరేదెన్నడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇంకా ఎంత కాలం ఇల్లు ఇవ్వకుండా జాప్యం చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మహాముత్తారం మండల కేంద్రంలో అనేకమంది పూరి గుడిసెలలో పరదాలు కట్టుకొని నివసిస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశాడు. ప్రజాపాలన ప్రభుత్వమని నాయకులు చెప్పుకోవడం కాదని ప్రజలు చెప్పుకోవాలని విమర్శించారు. మహాముత్తారం మండలంలో తక్షణమే ఇందిరమ్మ ఇండ్ల జాబితా ప్రారంభించాలని అర్హులైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశాడు.

## అంగన్‌వాడీ కేంద్రానికి రూ.30వేల విరాళం

### ఉదారత చాటుకున్న ప్రొఫెసర్ సుజాత



**మహాముత్తారం, జనవరి 06(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం యామన్ పల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ కు శాతవాహన యూనివర్సిటీ ప్రిన్సిపల్ తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సలహా కమిటీ సభ్యులు ప్రొఫెసర్ సూరపల్లి సుజాత రూ. 30 వేల విరాళం అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అంగన్‌వాడీ కేంద్ర భవనం నిర్మాణం పూర్తికాక పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఎంపీపీఎస్ యామన్‌పల్లి పాఠశాల ఆవరణలోనే ఉండడంతో రెండు అంగన్వాడీల సెంటర్ల పిల్లలు పాఠశాలలోని ఓ గది, వరండాలో నిర్వహణ చేస్తున్నారు. ఈ క్రమంలో పాఠశాలలో పిల్లల సంఖ్య పెరగడంతో పాఠశాల పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్న సందర్భంలో ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఏ తిరుపతి స్పందించి అంగన్‌వాడీ కేంద్రం పరిస్థితిని ప్రొఫెసర్ సుజాత దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆమె స్పందించి అంగన్వాడీ బిల్డింగ్ లో ఒక రూంకు ఐదు కిటికీలు, రెండు తలుపులు, ఒక రూం, వరండాను ఫ్లోరింగ్ చేయించుటకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది పాఠశాల అధ్యాపక బృందం, గ్రామస్తులు ఉపాధ్యాయులు ప్రొఫెసర్ సుజాతతో పాటు తిరుపతిని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

# నల్లగొండ మున్సిపాలిటీ.. మున్సిపల్ కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్

### నల్లగొండ పట్టణానికి మహర్దశ

**నల్లగొండ ప్రతినిధి, జనవరి 6 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నల్లగొండ జిల్లా కేంద్రం ప్రజలకు శుభవార్త అందించింది. నల్లగొండ మున్సిపాలిటీని మున్సిపల్ కార్పొరేషన్ అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ప్రతిపాదించిన అమెం డ్మెంట్ బిల్లుకు మంగళవారం రాష్ట్ర శాసనసభ ఆమోదం తెలి పిం ది. నల్లగొండ మున్సిపాలిటీ కార్పొరేష న్ గా అప్ గ్రేడ్ చేసేందుకు అవసర మున్న అన్ని అర్హతలు ఉన్నందున అధికార పార్టీ ప్రజాప్ర తినిధుల నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకున్న ప్ర భుత్వం ఆమెకు మున్సిపాలిటీ కార్పొరేషన్ లో ప్రమోట్ చేస్తూ నిర్ణ యం తీసుకుంది. దీంతో నల్లగొండ అధికార పార్టీ నాయకులతో పా టు ప్రజల్లో కూడా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నా యి. ఈ విష యంలో ఇప్పటికే పూ ర్తిస్థాయి ధీమాతో ఉన్న తాజా మా జీ మున్సి పల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృ తజ్ఞతలు తెలియజేశారు.

**నల్లగొండ మున్సిపాలిటీ కథ కమామీషు ఇలా...**

ప్రస్తుతం నల్ల గొండ జిల్లా కేంద్రలో 48 వార్డులు ఉండగా మరో రెండు వార్డులు పెరిగితే కార్పొరేషన్ గా మారిపోవడం సహజమైన నిబంధన అని తెలిసిం దే. నల్లగొండను కూడా కార్పొరేషన్ స్థాయి పెంచేందుకు జ నాభా లెక్కలు, వార్డుల్లో ఓటర్ల వివరాలను పరిగణలోకి తీసుకొని ఆ




మేరకు ప్రభుత్వం నిర్ణయం ప్రకటించింది.కాగా నల్లగొండ పట్టణ జనాభా సుమారు 2.50 లక్షల వరకు ఉశీ టుందన్న అంచనాతో గత మున్సిపల్ ఎన్నికల్లో శివారు గ్రామాలను మున్సి పాలిటీలో విలీనం చేసినందున వా ర్డుల సంఖ్య 48కి పెరిగి న విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం విలీన ప్రతిపాదన లేకుం డా జనాభా ఆధా రంగా ఓటర్లు సంఖ్యను పరిగణలో కి తీసుకుని వార్డులను పెంచారు. అధికారిక సమాచారం మేరకు వా ర్డుల్లో ఉన్న ఓటర్లలో పదిశాతం పెం చడం లేదంటే తగ్గించడం అనవా యితీగా రావడం పదిశాతం ఓటర్ల తో కలిపి కొత్త వార్డులు ఏర్పాటు చే య డం కూడా చకచక జరిగిపోయాయి.

**నల్లగొండకు ఇక మేయర్..**

నల్లగొండ మున్సిపాలిటీ 1941లో ఏర్పాటై ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చ ట్టం ప్రకారం ఆ తర్వాత 1955లో గ్రేడ్ వన్ మున్సిపాలిటీ జాబి తాలో చేరింది. రాష్ట్ర రాజధాని హైదరాబా ద్ కు సమీపశీలో 100 కిమీ దూరం లో ఉన్న నల్లగొండ పట్టణం జాతీ య, రాష్ట్ర రహదా రుల సమాహారం గా కొనసాగుతోంది.

**నల్లగొండకు మహర్దశ...**

నల్ల గొండ మున్సిపాలిటీ కార్పొరేషన్ స్థా యికి అప్ గ్రేడ్ వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు భారీ ఎత్తున సమకూరుతాయి. భూముల ధరలు పెరుగుతాయి, ఇంటి అద్దెలు, మున్సిపల్ ట్యాక్స్ ధరలు పెరు గడంతో పాటు నల్లగొండ జిల్లా కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగుల హెచ్ఎస్ఏ పెరుగుతుంది. సిటీ కాంపెన్సేషన్ అలవెన్స్ పెరుగుతుంది. విశాలమైన రోడ్ల నిర్మాణం జరుగుతుంది. ఇప్పటి కే బైపాస్ రోడ్డు నిర్మాణం, లతీఫ్ సాహెబ్ గుట్టమీదకు ఘాట్ రోడ్డు నిర్మా ణం తో పట్టణ రూపురేఖలు మారిపోతుండగా, కార్పొరేషన్ స్థా యి కి పెరిగితే పట్టణంలో మరిన్ని మౌలికవసతులతో మహర్దశ పట్ట నుంది.

## పేద వర్గాలకు అండగా పోరాడేది ఎర్రజెండానే




- **జనవరి 18న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి**
- **సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**

**కోదాడ, నినాదం:** పేద వర్గాల పక్షన నిరంతరం పోరాడేది ఒక ఎర్రజెండా మాత్రమే అని సిపిఎ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా లక్షలాదిమందితో జనవరి 18న ఖమ్మంలో జరగనున్న బహిరంగ సభ నేపథ్యంలో మంగళవారం అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో మండల కౌన్సిల్ శాంతినగర్ నిర్మాణ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు...జిల్లాల వారీగా సీపీఐ బహిరంగ సభలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ నేపథ్యంలోనే 18న ఖమ్మంలో కూడా బహిరంగ సభను ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. సభలకు పెద్దసంఖ్యలో రైతులు, అన్ని వర్గాల కార్మికులు ప్రజలు హజరు కావాలని పిలుపునిచ్చారు. ఉపాధిహామీలో గాంధీ పేరును మార్చడాన్ని వ్యతిరేకించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభు త్వాల ఆర్థిక వ్యవస్థను అస్థిరపరిచే విధంగా కుట్ర చేస్తుందని ఆరోపిం చారు. గతంలో వంద రోజుల పనిదినాలకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం, 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించేదన్నారు. అందుకు భిన్నంగా 60 శాతం కేంద్రం, రాష్ట్రం 40 శాతం నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాల పై ఆర్థిక భారం మోపుతోందని ఆరోపించారు. ఈజీఎస్ పనులను పాత పద్ధ తిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ పార్టీ తరఫున ఎన్నికైన నూతన సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించారు.డేగ వీరన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో... సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, మేకల శ్రీనివాస్ బత్తిని హనుమంతరావు, మండల కార్యదర్శి యరసాని రవి, శాంతినగర్ కార్యదర్శి వీరబాబు, శాంతినగర్ సర్పంచ్ వాడ కొప్పుల ఉమా, అలవాలపురం సర్పంచ్ సత్యనారాయణ, మండల సహాయ కార్యదర్శి లాల్ సాహెబ్, నాగభద్రం, కౌన్సిల్ సభ్యులు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## స్వీయ క్రమశిక్షణతోనే.. రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యం







- **జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్ రమేష్ బాబు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రోడ్డుపైన వాహనాలు నడుపుతున్నప్పుడు క్రమశిక్షణతో, బాధ్యతతో మెలగాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ సి. హెచ్. రమేష్ బాబు తెలిపారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డు భద్రత నేషనల్ యూత్ డే ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జయశంకర్ విగ్రహం నుండి అంబెడ్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నిర్లక్ష్యంతో డ్రైవింగ్ చేస్తే కఠిన శిక్షలు పడతాయని అన్నారు. ముఖ్యంగా లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు వాటి ఓనర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. వెయ్యి మంది విద్యార్థులు రోడ్డు భద్రత అవగాహనలో పాలు పంచుకోవడం అభినందనీయమని ఆనందాన్ని వ్యక్తం చేసారు. భవిషత్తులో బాధ్యతాయుత పౌరులుగా తయారు కావాలని విద్యార్థులకు సూచించారు. రోడ్డు భద్రతకు సంబంధించి జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజ్ , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల , అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్ , గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్ , అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి , ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పి.శ్రీనివాస్ , డి.ఎస్.పి. సంపత్ రావు , ఆర్.టి.ఓ. సందాని , డి.ఈ.ఓ. రాజేందర్ , సి ఐ నరేష్ కుమార్, ఎస్.ఐ. సాంబమూర్తి తో పాటు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## తుది ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి

- **జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఎలాంటి పొరపాట్లు లేని తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళ వారం ఐడిఓసి కార్యాలయంలో పురపాలక తుది ఓటరు జాబితా రూపకల్పనపై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా స్వచ్ఛత ఖచ్చితత్వం ప్రజాస్వామ్యానికి కీలకమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా, అర్హత లేని పేర్లు తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులపై అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులో సమర్పించాలని, ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, టీపీఓ సునీల్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీటీఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ




**మహాముత్తారం, జనవరి 06(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షులు జాటోత్ రాంసింగ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను తహశీల్ధార్ దండు శ్రీనివాస్, ఎంపీడీఓ నిశాంత్‌లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన మహాముత్తారం మండలంలో చదివే వారందరూ కూడా పేద పిల్లలేనని ఉపాధ్యాయులుగా తప్పనిసరిగా వారికి నాణ్యతతో కూడిన విద్యను అందించేందుకు ప్రయత్నం చేయాలని కోరారు, యూనియన్లు ఉపాధ్యాయుల సమస్యలతో పాటు విద్యార్థులకు విద్యానందించేందుకు ముందు ఉండాలని, ప్రతి విద్యార్థి పై, వారి క్రమశిక్షణతో పాటు చదువును కొనసాగించేందుకు ఉపాధ్యాయ సంఘాలు పని చేసే విధంగా కృషి చేయాలన్నారు. డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతి మాట్లాడుతూ ఉద్యమాల ద్వారానే ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, పి ఆర్ సి, ఐదు డిఏలు వెంటనే విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, డిసెంబర్లో ఒక డిఏ ఇస్తామన్నా ప్రభుత్వం మాట తప్పిందన్నారు. డి ఏ, విడుదల చేసేందుకు, పి ఆర్ సి ని ప్రకటించేందుకు ప్రభుత్వం ఎందుకు ఆలోచన చేయట్లేదు అర్థం కావట్లేదన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ బాధితులు ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జాటోత్ రాంసింగ్, విజయ్ కుమార్, జిల్లా కౌన్సిలర్లు హట్కర్ దేవ్ సింగ్, లావద్యా ప్రకాష్, మామిడి తిరుపతి, భాగ్యలక్ష్మి వెంకటేష్, రత్నకుమారి, కవిత అనిల్, ఆలమ్ మల్లేష్, అపర్ణ రాజేంద్రన్, విష్ణు,కోమలత, శ్రీకాంత్, అరుణ సంపత్, అమ్రిన్ సుల్తానా, మమత, బాలాజీ, మల్లేష్, శారద, తదితరులు పాల్గొన్నారు.


## నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రజాబాట

### టీజీ ఎన్పీడీసీఎల్ ఏడీఈ రాజేష్




**ఖానాపురం /నర్సంపేట జనవరి6 ( నినాదం ) :** వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా ః ప్రజాబాటః కార్యక్రమం చేపట్టినట్లు టీజీ ఎన్పీడీసీఎల్ ఏడీఈ రాజేష్ రెడ్డి తెలిపారు. ప్రజాబాట కార్యక్రమంలో బాగంగా ఖానాపురం మండలంలోని బుదరావుపేట గ్రామంలోని మోడల్ స్కూల్ సమీపంలో విద్యుత్ సమస్యల నివారణ -భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఏడీఈ మాట్లాడుతూ ప్రజాబాట కార్యక్రమం ఆయా సెక్షన్ పరిధిలో ప్రతి మంగళ,గురు, శనివారాల్లో ఉంటుందన్నారు. విద్యుత్ అధికారులు క్షత్రస్థాయిలో వినియోగదారుల నుంచి సమస్యలు తెలుసుకుని పరిష్కారమయ్యే వాటిని అక్కడికక్కడే పరిష్కరిస్తారు. మిగితా వాటిని నిర్ధేశిత సమయంలో పరిష్కరిస్తారన్నారు. ఇప్పటి పొలంబాటతో విద్యుత్ అధికారులు క్షత్రస్థాయిలో రైతుల సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్నామన్నారు.. ప్రతీ సోమవారం సర్కిల్, డివిజన్, సెక్షన్ కార్యాల యాల్లో ప్రజావాణిలో ప్రజలనుంచి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ః ప్రజాబాటః కార్యక్రమాన్ని విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని,అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సహాకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఖానాపురం ఎఈ ఎ. మంగమ్మ , ఎల్ ఐ రాజు ,జెఎల్ ఎం రాంచంద్రు, ఏఎల్ ఎం బషీర్ ,సాయిమల్లు సిబ్బంది , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌కు ఘన సన్మానం



**కోదాడ,నినాదం:** అనంతగిరి మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాస్ ను గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ మెట్లు, కూలీలు మంగళవారం ఘనంగా సన్మానించారు. గత 20 సంవత్సరాలుగా గ్రామంలో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేసి ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికలలో గ్రామం సర్పంచ్ గా గెలవడం పట్ల శు భాకాంక్షలు తెలియజేస్తూ, శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కంటూ వేణు,మెట్లు కొల్లు సుబ్బారావు, బుర్రా వీరబాబు, గడ్డం వీరబాబు, హనుమంతు లక్ష్మి, నరసింహారావు, నర్సయ్య, నాగేంద్ర,సీతరామయ్య, నాగేంద్ర , రమాదేవి, శోభారాణి, బిక్షం, ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.